నమస్తే తెలంగాణ
ఆదిలాబాద్-నిర్మల్
5 నిజామాబాద్ సోమవారం 29 ఏప్రిల్ 2024 ADILABAD NIRMAL

## సక్కును భారీ మెజార్టీతో గెలిపించండి..

### ఆడెల్లి అమ్మవారిని దర్శించుకున్న రామన్న


మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

నిర్మల్ చైన్‌గేట్, ఏప్రిల్ 28 : నాయక్‌పోడ్ ఆరు సంఘాల అభివృద్ధి బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాయక్‌పోడ్ సంఘం జిల్లా అధ్యక్షుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆదిలాబాద్ ఎంపీగా ఆత్రం సక్కు గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. నాయక్‌పోడ్‌లు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ముందుకు వచ్చేందుకు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాజన్న, గుడిసె పోచయ్య, శంకర్, శ్యాంరావు, కడప సోనేరావు, పృథ్వీ, దుర్వా నగేశ్, స్వయం రాందాస్, గెడెం భారత్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష


పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారులు

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 28 : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఇంటర్, డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్షను కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, డీఈవో రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రశాంతంగా నిర్వహించినట్లు డీసీవో సంతోష్ తెలిపారు. జిల్లా కేంద్రంలో తొమ్మిది కేంద్రాల్లో పరీక్ష నిర్వహించగా.. తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలను కల్పించారు. డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్షకు 558 మందికి 501 మంది హాజరయ్యారు. ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షకు 1,590 మంది విద్యార్థులకు 1,429 మంది పరీక్షకు హాజరయ్యారు. 2,148 మంది విద్యార్థులకు 218 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.


బోథ్ : ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ నాయకులు


గోట్కూరిలో..


రుయ్యాడిలో..

# గుర్తుల గుర్తుంచుకో.. కారు గుర్తుంచుకో..


మాట్లాడుతున్న భుక్యా జాన్సన్ నాయక్

### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా బీఆర్‌ఎస్ ప్రచారం

- అభ్యర్థులతోపాటు ప్రజాప్రతినిధులు, నాయకుల క్యాంపెయిన్
- ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ ముందుకు..

*పార్లమెంట్ ఎన్నికల తేదీ దగ్గర పడుతుండడంతో అభ్యర్థులతోపాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆదివారం గడప గడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని ఓట్లు అడుగుతున్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. బీజేపీ స్వార్థపూరిత రాజకీయాల గురించి వివరిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడంపై మండిపడుతున్నారు.*


భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్న ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

ఎదులాపురం, ఏప్రిల్ 28 : ఆదిలాబాద్ పట్టణంలోని భుక్తాపూర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అలాల్ అజయ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూపారాణి, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి మజార్ పాల్గొన్నారు.

బోథ్, ఏప్రిల్ 28 : పార్డి, నాగుగూడ, కేశవ్‌గూడ, కైతుగూడ, మహదుగూడ గ్రామాల్లో ఎంపీపీ తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రుక్మన్ సింగ్ పాల్గొన్నారు.

ఇచ్చోడ(సిరికొండ), ఏప్రిల్ 28 : ఆదివారం సిరికొండ మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్యా జాన్సన్ పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ పెంటన్న పాల్గొన్నారు.

ఇచ్చోడ, ఏప్రిల్ 28 : సిరిచెల్మ గ్రామంలో ఆ పార్టీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు గడప గడపకూ ప్రచారం నిర్వహించారు.

జైనథ్, ఏప్రిల్ 28 : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెండల్‌వాడలో ఇంటింటా ఎంపీపీ మార్సెటి గోవర్ధన్ ప్రచారాన్ని విస్తృతం చేశారు.

నార్నూర్, ఏప్రిల్ 28 : మండల కేంద్రంలో నార్నూర్ సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ ఆడే సురేశ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసీం, పట్టణ అధ్యక్షుడు ఫిరోజ్‌ఖాన్ పాల్గొన్నారు.

తాంసి, ఏప్రిల్ 28 : గోట్కూరి, సవర్గాం గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్ పాల్గొన్నారు.

తాంసి(తలమడుగు), ఏప్రిల్ 28 : తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు తరపున బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ ప్రచారం నిర్వహించారు.

తాంసి(భీంపూర్), ఏప్రిల్ 28 : భీంపూర్ మండలంలోని మార్కగూడలో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సంతోష్, మండల కన్వీనర్ నాగయ్య, మాజీ సర్పంచ్‌లు లింబాజీ, నరేందర్ పాల్గొన్నారు.

దిలావర్‌పూర్, ఏప్రిల్ 28 : గుండంపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు డాక్టర్ సుభాష్‌రావు, సహకార సంఘం మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అమృత, బీఆర్‌ఎస్ మండల నాయకులు చిన్నారెడ్డి, గంగారెడ్డి, కాల్వ ఆలయ చైర్మన్ పూజారం మహేశ్, మాజీ సర్పంచ్ గంగారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు అన్వర్‌ఖాన్ పాల్గొన్నారు.

# 16,50,175

### ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు

- ఇందులో మహిళలే అత్యధికం
- నిర్మల్ జిల్లాలోనే అధిక ఓటర్లు



ఓటు హక్కుపై ఏర్పాటు చేసిన బోర్డులు

ఆదిలాబాద్, ఏప్రిల్ 28(నమస్తే తెలంగాణ) : ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని మూడు జిల్లాల్లో 16,50,175 మంది ఓటర్లు ఉన్నారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 4,56,309 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో పురుషులు 2,27,310, మహిళలు 2,28,971, ఇతరులు 28 మంది ఉన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 4,56,450 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో పురుషులు 2,22,306, మహిళలు 2,34,135, ఇతరులు 9 మంది ఉన్నారు. నిర్మల్ జిల్లాలో 7,37,416 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో పురుషులు 3,55,259, మహిళలు 3,82,107, ఇతరులు 50 మంది ఉన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా.. ఆసిఫాబాద్ జిల్లాలో రెండు, ఆదిలాబాద్ జిల్లాలో రెండు, నిర్మల్ జిల్లాలో మూడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్య 40,338 ఎక్కువగా ఉంది. ప్రస్తుత ఓటరు జాబితాలో పార్లమెంట్ పరిధిలో 16,44,715 మంది ఓటర్లు ఉండగా.. కొత్త జాబితాలో 16,50,175 మంది ఓటర్లు ఉన్నారు. వీరితోపాటు 2,115 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల్లో భాగంగా 12,447 మందిని చేర్చుగా, 5,876 మందిని తొలగించారు. కొత్త జాబితా ప్రకారం అధికారులు ఎన్నికల నిర్వహిస్తారు.

#### అవగాహన

పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడానికి అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికలు మే 13న జరగనున్నాయి.ఆదిలాబాద్, బోథ్, నిర్మల్, ముథోల్, ఖానాపూర్ నియోజకవర్గాల్లో ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు.. సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజవర్గాల్లో ఒక గంట ముందుగానే పోలింగ్ ముగిస్తారు. ఆదిలాబాద్ పార్లమెంట్‌కు 2019 లోక్‌సభ ఎన్నికల్లో 71.42 పోలింగ్ శాతం నమోదు కాగా, ఈ ఎన్నికల్లో ఎక్కువ మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. బీఎల్‌వో ద్వారా ఇంటింటికీ ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేస్తున్నారు.


మాట్లాడుతున్న మండల కన్వీనర్ కృష్ణారెడ్డి


నార్నూర్‌లో..


దిలావర్‌పూర్ : గుండంపల్లిలో బీఆర్‌ఎస్ పార్టీ మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు


పెండల్‌వాడలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ గోవర్ధన్


మార్కగూడలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


వాటర్ ట్యాంక్ ద్వారా సాసర్ పిట్‌లో నీటిని నింపుతున్న అటవీశాఖ సిబ్బంది


నీటి కొలను వద్ద చిరుత పులి


అడవి బర్రె


ఎలుగుబంట్లు

# నీటిని నింపి.. దప్పిక తీర్చి..

### వన్యప్రాణుల రక్షణకు అటవీశాఖ చర్యలు


జింకలు

**వేసవి దృష్ట్యా అడవిలో** మూగజీవాల దప్పిక తీర్చేందుకు అటవీశాఖ ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. పగటి ఉష్ణోగ్రతలు అధికమవుతుండడంతో పకడ్బందీ చర్యలు చేపట్టారు. తాగునీటి కోసం వన్యప్రాణులు అడవి నుంచి బయటకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. అటవీ ప్రాంతాల్లో నీటి కొరత ఉన్న ప్రాంతాలను ఎంపిక చేసి సాసర్ పిట్లను ఏర్పాటు చేశారు. వీటిలో 10-15 రోజులకోకసారి నీటిని నింపుతున్నారు. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో నీటి వినియోగం అధికంగా ఉండే ప్రాంతాల్లో తరుచూ నీటితో నింపుతారు. అటవీశాఖ తీసుకుంటున్న చర్యలతో వన్యప్రాణుల సంతతి పెరిగి జీవవైవిధ్యం నెలకొంటున్నది. చిరుత, జింకలు, ఎలుగుబంట్లు, దుప్పులు, నెమళ్లు, కొండ గొర్రెలు, ఇతర వన్యప్రాణులు అడవిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

*- ఖానాపూర్ టౌన్, ఏప్రిల్ 28*



గింజలు నిండకుండా ఎండిపోయిన మొక్కజొన్న పంట

# తడులు లేక.. గింజలు రాక..

### వట్టిపోతున్న మొక్కజొన్న

**వ్యవసాయ బోర్ల కింద వరి,** మొక్కజొన్న, జొన్న వంటి పంటలు సాగయ్యాయి. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతోపాటు కొన్ని రోజుల నుంచి గాలి దుమారంతో విద్యుత్ సరఫరాలోనూ అంతరాయం ఏర్పడుతున్నది. ఫలితంగా పంటకు తడులు అందక గింజలు పూర్తిగా నిండకుండా మొక్కలు ఎండిపోయాయి. కొన్ని చోట్ల మొలకెత్తకుండా గింజ భూమిలోనే ఉండిపోయింది. దీంతో రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారు.

*- భైంసాటౌన్, ఏప్రిల్ 28*


వాటోలిలో గింజలు లేని మక్కజొన్న కంకి


అక్కడక్కడ మొలకెత్తి మక్కపంట